రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## భార్యతో గొడవపడి వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:** ఇంట్లో భార్యతో గొడవపడి ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగుచూసింది. కొండాపూర్ సమీపంలోని శ్రీనిధి ఇంపియల్ పార్క్ వెంచర్‌లో గుర్తుతెలియని మృతదేహం ఉందని 100 డయల్ ద్వారా ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహం వద్ద హోండాషైన్ బైక్ (ఏపి13ఏబి-9429) ఉండటంతో విచారణ జరిపి మృతుని ఆచూకిని కనుగొన్నారు. మృతుడు హైదరాబాద్ నగరానికి చెందిన చందనపల్లి శరత్‌కుమార్ (30)గా గుర్తించారు. ఈనెల 24న మధ్యాహ్నం 1:30 గంటలకు అతడు భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోగా అతని భావమరిధి బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శరత్‌కుమార్ జీవితంపై విరక్తి చెంది బుధవారం ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ సమీపంలోని శ్రీనిధి ఇంపిరియల్‌పార్కు వెంచర్‌కు చేరుకొని తాడుతో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.చంద్రబాబు తెలిపారు.



## అల్లాపూర్ సర్పంచ్ నందినిపై సస్పెన్షన్ ఎత్తివేత

- హైకోర్టు ఉత్తర్వులతో జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు ఎదుర్కొన్న తాండూరు మండలం అల్లాపూర్ సర్పంచ్‌నందినిగౌడ్‌పై సస్పెన్షన్ ఎత్తివేశారు. హైకోర్టు ఉత్తర్వులతో జిల్లా కలెక్టర్ విధించిన సస్పెన్షన్‌ను తొలగిస్తూ డీపీఓకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అల్లాపూర్ సర్పంచ్ నందిని తిరిగి బాధ్యతలు చేపట్టనున్నారు. గత మే నెలలో పంచాయితీ నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలతో జిల్లా కలెక్టర్ నిఖిల సర్పంచ్ నందినిపై సస్పెన్షన్ వేటు వేశారు. దీనికి సవాల్ చేస్తూ ఆమె హైకోర్టులో ఫిటిషన్ దాఖలు చేశారు. అయితే హైకోర్టులో దాఖలైన ఫిటిషన్ పెండిగ్‌లో ఉందని, అప్పటి వరకు సర్పంచ్‌గా నందినిని కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సస్పెన్షన్ ఎత్తి వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీపీఓకు ఉత్తర్వులు జారీ చేశారు.

## బిటి రోడ్డుపై వరి నాటు వేసి గ్రామస్తులు నిరసన



రోడ్డుపై వరినాట్లు వేస్తున్న గ్రామస్తులు.

**బొంరాస్‌పేట్, ఆగస్టు26ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండలం కోత్తూర్ గ్రామం నుండి దేవనూర్ వరకు ఉన్న బీటీ రోడ్డు వర్షల వలన భారీగుంతలు ఏర్పాడ్డాయి.నీరునిలువడంతో ప్రయాణం చేయడానికి ఇబ్బందిగా ఏర్పాడింది.ఎన్నో రోజుల నుండి బీటీ రోడ్డు పనులు చేయకుండా అలస్యం చేస్తున్నారని శుక్రవారం నాడు కోత్తూర్ సర్పంచ్ మహేందర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో రోడ్డుపై వరినాటు వేసి తమ నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు అధ్వనంగా మారడంతో అత్యవసర పరిస్థితులలో అబులెన్స్ రావడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళుతున్న విద్యార్థులు బస్సులు రాకపోవడంతో కోత్తూర్, వడిచర్ల గ్రామాల పరిధిలోని తాండలకు చెందిన విద్యార్థులు ప్రతిరోజు కాలినడకన దేవనూర్ వరకు వెళ్ళుతున్నారని కొంతమంది చదువులకు దూరమౌతున్నారనిఅన్నారు.ఈ రోడ్డు విషయంలో ప్రజాప్రతినిధులు,అధికారులకు అనేకసార్లు విన్నవించినాసమస్య పరిష్కరించలేదని,అందుకే గ్రామస్తులు అందరు కలిసి బురదమయంగా మారిన రోడ్డుపై వరి నాట్లువేసి తమ నిరసనను తెలపడం జరిగిందని అన్నారు.రోడ్డు పనులను వెంటనే ప్రారంభించకుంటే ప్రభుత్వ నిర్లక్ష్యనికి వ్యతిరేకంగా ధర్నాలు,రిలే నిరహర దీక్షలు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి భీంరెడ్డి,మాజీ సర్పంచ్‌లు భీంసేనరావు,గుణశేఖర్,వార్డుసభ్యులు లక్ష్మయ్య,చందు, కిషన్‌నాయక్, చిన్నయ్య,గ్రామాస్తులు పాల్గోన్నారు.

# ధూం ధాంగా గిరిజన సదస్సు

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సబితారెడ్డి**

**మహేశ్వరం, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

మహేశ్వరంలో నియోజకవర్గంలో గిరిజన సదస్సు ధూం ధాంగా నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి నియోజకవర్గం గిరిజన ప్రజలు, మహిళలు నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. డప్పుల, దరువులు, డిజే ఆటపాటలతో భారీ ఎత్తున్న ఊరేగింపుగా మంత్రిని గిరజన సభకు తీసుకువచ్చారు. ఈసందర్భంగా గిరిజన నేతలు, మహిళ నేతలు మంత్రికి పూలమాలలతో శాలువలతో సత్కారించారు. ఈసందర్భంగా గిరిజన సర్పంచులు, గిరిజన ఎస్టీసెల్ నేతలు మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా మహేశ్వరం నియోజకవర్గానికి సబితాఇంద్రారెడ్డి వచ్చిన తర్వాత మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి సేవలను కొనియాడారు. గతంలో ఏ ఎమ్మెల్యే ఏ పార్టీ నాయకులు చేయని అభివృద్ధి ఫలాలను సబితాఇంద్రారెడ్డి చేసిందని ఆమెను ప్రశంసించారు. వచ్చే ఎన్నికల్లో లక్ష మేజార్టీకి పైన ఓట్లతో సబితారెడ్డిని తిరిగి శాసనసభకు పంపాలని ఈ విషయంలో గిరిజనులంతా ఐక్యమత్యంగా బీజేపీ పార్టీని ఎదుర్కొవాలని గిరిజన నేతలు కోరారు. ఈసందర్భంగా మహేశ్వరం మండల టీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శాంతిపాండునాయక్ లంబాడి భాషలో మాట్లాడుతూ.... సబితాఇంద్రారెడ్డి మహేశ్వరం నుంచి తొలిసారిగా పోటీ చేసి గెలిచిన నాటి నుంచి నేటివరకు కూడా తిరుగులేని



వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. నేటి రాజకీయాల్లో పురుషులకు దీటైన వ్యక్తిగా వారికంటే ఎక్కువ సమయం కేటాయించి మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్న ఓ మహిళా శక్తిగా అమెను అభివర్ణించారు. ఆమె ప్రసంగంలో ఒక పక్క కన్నీటి చుక్కలు కారుస్తునే ఆమె సేవలను ఒకో ్కక్కటిగా గుర్తు చేసుకున్నారు. మహేశ్వరంలో బస్‌డిపో, కోర్టు, గెస్టుహౌస్, మార్కెట్ యార్డు, ఆసుపత్రి సబితా ఇంద్రారెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ ఫలాలు వివరించి సభకు హాజరైన ప్రజలను ఆకర్షించారు. ఈసమావేశంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మెన్ సురసాని సురేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎస్టీసెల్ అ



ధ్యక్షులు లచ్చిరామ్‌నాయక్, మహేశ్వరం ఎంపీపీ కె.రఘుమారెడ్డి, జడ్పీటీసీ జంగారెడ్డి, ఎస్టీసెల్ జిల్లా నాయకులు దీప్‌లాల్ చౌహన్,వైస్ ఎంపీపీ సునీతాఅంధ్యానాయక్, పెద్దమ్మతండా సర్పంచ్ సుమన్, సర్పంచులు మెగావత్ రాజునాయక్, రాత్లావత్ రాజునాయక్, వీరానాయక్, మండల పార్టీ అధ్యక్షులు అంగోతు రాజునాయక్, మండల టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు శాంతిపాండునాయక్, టీఆర్ఎస్ నాయకులు కె.యాదయ్య, కర్రోళ్ల చంద్రయ్య, లక్ష్మినర్సింహ్మారెడ్డి, జయేందర్, ఎస్.ఆనందం, ఆంగోతు గోపాల్, దేవ్లానాయక్, సోమ్లానాయక్, మోతీలాల్ నాయక్, పాత్లావత్ శ్రీకాంత్, యాదగిరిగౌడ్,ఎం నవీన్,ఎన్.సుధీర్ గౌడ్,ఉన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షకు గట్టి బందోబస్తు

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**వికారాబాద్, ఆగష్టు 26, ప్రభాతవార్త :**

పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్ష ఆదివారం నిర్వహించనున్నందున గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 61 పరీక్ష కేంద్రాలలో 17226 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. పరిగి లోని 14 కేంద్రాలలో 2,976 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. వికారాబాద్ లోని 19 కేంద్రాలలో 7,485 మంది, తాండూరు లోని 28 కేంద్రాలలో 6,765 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష సమయం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైన అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు. అభ్యర్థులు తీసుకువచ్చే ఎలక్ట్రానిక్ వస్తువులైన మొబైల్, చేతి గడియారం, క్యాలిక్యులేటర్, ల్యాప్ టాప్ వంటి పరికరాలను లోపలికి అనుమతించరని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని, లాకర్ సౌకర్యం పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేయలేమని తెలిపారు. పరీక్షలో తప్పుగా సమాధానాలు గుర్తించిన వారికి నెగిటీవ్ మార్కులు ఉంటాయని, అభ్యర్థులు ఆలోచించి సమాధానాలు గుర్తించాలని సూచించారు. బయోమెట్రిక్ వేలి ముద్ర హాజరు విధానం ఉన్నందున, అభ్యర్థులు టటూ, మెహిందీ వంటివి వేసుకోరాదని తెలిపారు.

కోవిడ్ నిబంధనల మేరకు అభ్య ర్థులు తప్పనిసరి మాస్కులు ధరించాలని, థర్మల్ స్క్రీనింగ్, శానిటైజర్‌తో చేతులు శుభ్రం చేసుకున్నాకే అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## సర్పంచ్‌లు రాకుంటే సమస్యలెట్ల తెలుస్తాయి

**-మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి సూటి ప్రశ్న**



నందిగామలో మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ఎం.ప్రియాంక

**నందిగామ ఆగస్టు26,ప్రభాతవార్త :**

గ్రామాలలో సమస్యలు వెలికితీసి,పరిష్కార మార్గం చూపే అతి ప్రధానమైన మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు హాజరుకాకపోవడం విడ్డూరంగా ఉందని,ఈలాంటివి భవిష్యత్తులో పునరావృత్తం కావోద్దని నందిగామ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎం.ప్రియాంక అన్నారు.శుక్రవారం నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో జరిగిన సాధారణ మండల సర్వసభ్య సమావేశానికి ఎంపిపి అధ్యక్షత వహిస్తూ మాట్లాడారు..అభివృద్ధికి దోహద పడే ప్రదాన సమస్యలను అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో కలిసి చర్చిస్తేనే సమస్యలు తీరు తాయన్నారు.మండల అభివృద్ధికి అధికారులతో పాటు సర్పంచ్‌లు,ఎంపిటిసిలు హాజరైతేనే సమస్యలు పరిష్కరించబడతాయని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ పేర్కొన్నారు.స్పాంజ్ ఐరన్ పరిశ్రమ నుండి హెవిలోడుతో వచ్చే లారిలతో రోడ్లు ధ్వంసమైన పట్టించుకునే దిక్కే కరువైందని కో ఆప్షన్ సభ్యుడు ఎండి.బేగ్ సమావేశంలో విచారం వెలిబుచ్చారు.స్థానికంగా ఉన్న స్పాంజ్ ఐరన్ మరి కొన్ని పరిశ్రమలతో దినసరి కూలీలుగా పని చేస్తున్న కార్మికులకు మంచి నీటి వసతి, మరుగుదొడ్లు,విశ్రాంతి గదులు పరిశ్రమ యాజమానులు కల్పించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.ఈ సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి,ఎంపిడిఓ బాల్ రెడ్డి,వైస్ ఎంపిపి ఎం.మంజుల,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార స్వామి గౌడ్,ఎంకిరాల కళమ్మ, రమావత్ రాజు నాయక్,ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాతో పేద ప్రజలకు భరోసా

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్ రూరల్, ఆగస్టు,26 (ప్రభాతవార్త):**

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ అని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న ఆసరా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలోని అంగడిరైచూర్, హస్నాబాద్, రుద్రారం, ధర్మాపూర్ తదితర గ్రామాలతో పాటు కొడంగల్ మున్సిపాలిటిలో ఆసరా పింఛన్ ప్రొసిడింగ్స్‌ను శుక్రవారం ఎమ్మెల్యే అర్హులైన లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం హాయంలో అమలు చేయని సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం గర్వకారణం అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, వృద్దులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత కార్మికులు డయాలసిస్ రోగులకు ఆసరా పింఛన్‌లతో భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పింఛన్‌లు మంజూరైన లబ్ధిదారులు పింఛన్ డబ్బులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా దళితులకు దళిత బంధుతో నిరుపేద దళితులు అన్నీ రంగాల్లో రాణిం చేందుకు దళిత బంధు ఆర్థిక సహాయం అందించడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ నాగరాజు, కౌన్సిలర్ మధుయాదవ్, నాయకులు రమేశ్‌బాబు, డాక్టర్ నవాజ్, వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, టీఆర్ఎస్ నా యకులు పాల్గొన్నారు.

### శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద వినాయకుల నిమజ్జనానికి ఏర్పాట్లు

**శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**

శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనం కోసం ముందస్తుగా ఏర్పాట్ల కోసం పోలీసు, ఇరిగేషన్,సంబంధిత అధికారులు పర్యటించి పరిశీలించారు. శుక్రవారం శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనం ఏర్పాటు కోసం ప్లాట్‌ఫామ్ (మండపం) ఏర్పాటు కోసం పరిశీలించారు. ఇరిగేషన్ డిఇ సురేశ్, ఎఇ ప్రశాంత్‌కుమార్, వర్క్ ఇన్స్‌పెక్టర్ వాసుదేవ్, తహాసీల్దార్ సురేందర్, శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్, ఎంపిడిఓ జి.వాణి, ఆర్ఐ కుమార్, మాజీ ఎంపిటిసి,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, పలువురు పాల్గొన్నారు. వినాయకుల ఉత్సవాలు, నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగ నిర్వహించటానికి, వినాయకులను నిమజ్జనం చేయటానికి ప్లాట్‌ఫామ్ ఏర్పాటు కోసం స్థలాన్ని వారు పరిశీలించారు. అయితే ఈ సారి కురిసిన భారీ వర్షాలతో శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో నీరు నిండ ఉండటంతో రాజీవ్‌రహదారి పక్కనే చెరువు ఒడ్డు ఎత్తు ప్రాంతంలో పక్కన ప్లాట్‌ఫామ్ ఏర్పాటు కోసం వారు స్థలాన్ని పరిశీలించారు.



శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించి సిఐ సుధీర్‌కుమార్, ఇరిగేషన్ అధికారులు, పోలీసు అధికారులు, నాయకులు, తదితరులు

## మదర్‌థెరిస్సా 112వ జయంతి

**శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో మధర్‌థెరిస్సా 112వ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులు అర్పించారు. శుక్రవారం శామీర్‌పేటలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి టిఆర్ఎస్ నాయకులు ఎండి. అప్జల్‌ఖాన్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఎండి.అప్జల్‌ఖాన్ మాట్లాడుతూ మధర్‌థెరిస్సా యావత్తు మానవాళికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆమె కుష్టు రోగులకు చేసిన సేవలు ఆమోఘమన్నారు. ఆమె ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు సమాజంలో సేవాభావంతో మెలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేసిఆర్ సేవాదళం మండల అధ్యక్షులు మహ్మద్ నిసార్ అహ్మద్‌ఖాన్, మిట్టు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో మధర్‌థెరిస్సా జయంతి సందర్భంగ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కెసిఆర్ సేవాదళం నాయకులు

# వైద్యుల నిర్లక్ష్యానికి పసికందు మృతి

**-శిశువు మృత దేహంతో ఆసుపత్రిలో బంధువులు ఆందోళన**

**-సంఘటన స్థలాన్ని సందర్శించిన చేవెళ్ల పోలీసులు**

**చేవెళ్ల, ఆగస్టు 26, ప్రభాతవార్త**

వైద్యుల నిర్లక్షానికి అప్పుడే పుట్టిన బాలుడు మృతి చేందిన సంఘటన చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే పుట్టిన శిశువు మృతి చేందాడని మృతి చేందిన పసికందు మృత దేహంతో శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో బందువులు బైఠాయించారు. ఆసుపత్రి ఆవరణలో మృతి చెందిన పసికందు బందువులు ఆందోళన చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం చేవెళ్ల మండలం అల్లావాడ గ్రామానికి చెందిన బుట్ట మెఘమాలకు కోందుర్గ మండలం తంగేళ్లపల్లి గ్రామానికి చెందిన బట్టు నర్సింలుకు పెళ్లి జరిగింది. మెఘమాల గర్భవతి కావడంతో నగరంలోని జెజ్జిఖాన ఆసుపత్రిలో ప్రతినెల పరీక్షలు చేయించుకుంటుంది. వైద్య పరీక్షలు చేసిన జెజ్జిఖాన ఆసుపత్రి వైద్యులు మెఘమాలకు ఈ నెల 24వ తేదిన డెలివరీకి రావాలని, ఆసుపత్రికి తీసుకువెళ్లగా పురిటి నోప్పులు వచ్చినప్పుడు తీసుకురావాలని సూంచించారు. తిరిగి అల్లాడ గ్రామానికి మెఘమాల వచ్చింది.ఈ నెల 25వ తేదిన పురిటి నోప్పులు రావడంతో చేవెళ్ల ఆసపత్రికి ఉదయం పది గంటలకు బందువులతో కలిసి వచ్చింది. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డిలివరీ చేస్తామని ఆసుపత్రిలో ఉదయం 10 గంటలకు అడ్మిట్ చేసుకున్నారు. సాయంత్రం 5 గంటలకు పురిటినోప్పులు రావడంతో ప్రసూతి గదిలో డిలివరీ చేస్తున్నారు. డెలివరీ సమయంలో బాబు తల బాగం బయటకు వచ్చింది. మిగితా భాగాలు రాకపోవడంతో పరిస్థితి విషమించడంతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డెలివరీ చేయలేక చేతులేత్తేశారు.వైద్యులు నగరంలో ఆసుపత్రికి తీసుకువెళ్లాలని బంధువులకు సూచించడంతో మెఘమాలను నగరంలోని జెజ్జిఖానా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. దీంతో జెజ్జిఖాన ఆసుపత్రి వైద్యులు రాత్రి 8 గంటల సమయంలో ఆపరేషన్ చేసి డెలివరీ చేశారు. పుట్టిన బాబు హార్టుబీట్ లేకపోవడంతో నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పోందుతూ పుట్టిన బాబు శుక్రవారం ఉదయం మృతి చేందాడని ఆసుపత్రి వైద్యులు బందువులకు తెలియజెశారు.దీంతో మృతి చెందిన పసికందును తీసుకుని చేవెళ్ల ఆసుపత్రిలో ఆందోళన చేశారు. చేవెళ్ల ఆసుపత్రి వైద్యులు సరిగ్గా డెలివరీ చేయకపోవడం మూలంగానే పసికందు చనిపోయాడని బంధువులు ఆందోళన చేశారు. పసికందు మృత దేహంతో చేవెళ్ల ఆసుపత్రి వైద్యులను నీలదీశారు. సమాదానం చేప్పలేక ఆసుపత్రి సిబ్బంది నీళ్లు నమిలారు. ఆసుపత్రిలో గైనాకాజీస్ట్ వైద్యురాలు ఉండాల్సిన ఉండగా సిబ్బంది ఉండి



పసికందు మృత దేహంతో చేవెళ్ళ ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న బందువులు



పసికందు మృతికి సంబందించిన వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

వైద్యం చేయడంతో పసి కందు చనిపోయిందని బందు వులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన స్థలంను చేవెళ్ల పోలీసులు సందర్శించారు.ఇట్టి సంఘటనకు సంబంధించిన వివరాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ లక్ష్మీ కాంత్‌రెడ్డిని వివరణ కోరగా విధుల్లో లేనని,తనకు సూర్తి సమాచారం లేదని కనుక్కుని చేప్తానంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

**చేవెళ్ల అసుపత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలి**

**-కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి**

చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే పసికందు మృతి చెందిందని కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న మృతి చేందిన శిశువు బందువులను విషయం అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు సక్రమంగా విధులకు హాజరు కావడంలేదని, వైద్యులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజల ప్రాణాలతో చేలగాటం అడుతున్నారని, ఆసుపత్రిలో సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని ప్రకటనలు చేస్తున్న పాలకులు ఈ సంఘటనపై స్పందించాలన్నారు. ఆసుపత్రిలో విధులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.

## విఆర్ఏలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి..



కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహిస్తున్న వీఆర్ఏలు

**వికారాబాద్, ఆగష్టు 26, ప్రభాతవార్త :**

అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వీఆర్ఏ ల సంఘం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాదెమియా, కో కన్వీనర్ వెంకటేశ్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు సత్య నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వీఆర్ఏ ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వంట వార్పు కార్యక్రమం నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వీఆర్ఏ లకు పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారికి పదోన్నతులు, వారసత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం వెంటనే కార్యచరణ చేపట్టాలని వారు పేర్కొన్నారు. నెల రోజులుగా వీఆర్ఏ లు ధర్నాలు, నిరసనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం వ్యాప్తంగా 23 వేల మంది వీఆర్ఏ లు సమస్యలు పరిష్కరించాలని 33 రోజులుగా సమ్మె బాట పట్టారని, సీఎం కేసీఆర్ స్పంధించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏ లు అందరు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారేనని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలని సూచించారు. లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ ల జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు నరసింహారావు, నాయకులు చంద్రయ్య, గోపాల్, మహేందర్, బాలరాజ్, కవిత, సరోజ, రత్నం, ఓంప్రకాష్, రాజం దేర్‌రెడ్డి, ఆంజనేయులు, రాజ్‌కుమార్, వెంకటయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శివాలయం (శ్రీభవాని రామలింగేశ్వరస్వామి) లో మాసశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో గురువారం రాత్రి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రా భిషేకం, మంత్రపుష్పం, అర్చన, తదితర పూజా కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. తీర్థ ప్రసాద వితరణ చేశా రు. ఉప్పరిపల్లికి చెందిన భజన బృందంచే భక్తి గీతాలు ఆలపించారు. ఆ తరువాత దాతల సహకారంతో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలోనే పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

## రేణుక ఎల్లమ్మ తల్లికి మెదక్ ఏరియా ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ ప్రత్యేక పూజలు

**కౌడిపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోగల నూతన రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలుచేశారు. కౌడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుకఎల్లమ్మ ఆలయంలో మెదక్ ఏరియా ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు కోలాచల రాజేశ్వర్‌శర్మ, సుమన్‌శర్మ వేదమంత్రాల మధ్య ఎల్లమ్మ మాతను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. చంద్రశేఖర్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామానికి చెందిన అంతో నాగరాజు ఆలయానికి హుండీని విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌తో గౌడ సంఘం కౌడిపల్లి గ్రామ అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు చంద్రం దుర్గాగౌడ్, పుండరీకంగౌడ్, మనోహర్‌గౌడ్, చంద్రం కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్షేమమే టిపిటిఎఫ్ లక్ష్యం

### -సంఘం జిల్లా అధ్యక్షుడు సంగయ్య



ఉపాధ్యాయులకు సభ్యత్వం అందచేస్తున్న జిల్లా నాయకులు

**పాపన్నపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉపాధ్యాయుల సంక్షేమమే టిపిటిఎఫ్ లక్ష్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సంగయ్య పేర్కొన్నారు. సభ్యత్వ సేకరణలో భాగంగా శుక్రవారం మండలంలోని పొడ్చన్‌పల్లి, గాంధారిపల్లి, కొత్తపల్లి, యూసుఫ్‌పేట, కుర్తివాడ, పాపన్నపేట ఉన్నత పాఠశాలలను వారు సందర్శించి ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందచేశారు. ఈ సందర్భంగా సంగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టిపిటిఎఫ్ పనిచేస్తోందన్నారు. పాఠశాల లకు మౌలికవసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్, జిల్లా ఉపాధ్యక్షులు నజీరుద్దీన్, గోపాల్, మండల శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బాలరాజు, రమేష్, ఉపాధ్యాయులు నర్సింలు, శ్రీనివాస్, సత్యనారాయణ, కనకయ్య, పద్మ, అనసూయ, వనిత పాల్గొన్నారు.

## పండగలను ప్రశాంతంగా జరుపుకుందాం : ఎస్ఐ



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్‌కుమార్

**పాపన్నపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రానున్న పండగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం పాపన్నపేటలోని ఫంక్షన్ హాల్‌లో పీస్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 31న వినాయక చవితిని పురస్కరించుకుని గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న మండపాలకు నిర్వాహకులు పోలీసుల అనుమతులు పొందాలని సూచించారు. మండపాల వద్ద డీజే సౌండ్‌లకు అనుమతులు ఉండవన్నారు. అలాగే నిర్వాహకులు మండపాల వద్ద విద్యుత్ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్లాపూర్, మిన్పూర్ సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, లింగారెడ్డి, పాపన్నపేట ఎంపిటిసిసభ్యులు ఆకుల శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు బాగాగౌడ్, అనీల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల యువకులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

### -అల్లాదుర్గం సీఐ జార్జ్



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ జార్జ్

**పెద్దశంకరంపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక మండపాల ఏర్పాటుకు పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. రోడ్లపైనగానీ, వివాదాస్పద స్థలంలో గానీ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకుల వివరాలు, ఫోన్‌నెంబర్లను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ చరణ్ సింగ్, పట్టణ సర్పంచి సత్యనారాయణ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, విద్యుత్ శాఖ ఏఈ శంకర్, ఎస్ఐ బాలరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్

**హవేళిఘనపూర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీలు, వైకుంఠ ధామాలను పూర్తి చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హవేళిఘనపూర్ మండల పరిధిలోని బ్యాతోల్, లింగసాన్‌పల్లి, ఔరంగాబాద్ తండా గ్రామాలలోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మురికి కాలువలను శుభ్రంగా ఉంచాలని, ఉపాధి హామీ ఆధ్వర్యంలో నిర్వహించే నర్సరీలను సంరక్షించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామ్, ఏపీవో రాజ్ కుమార్, సర్పంచి రమేష్, టీఏ లక్ష్మణ్, పంచాయితీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న శ్రీనివాస్

# జెపి నడ్డా, తరుణ్ చుగ్ సమక్షంలో బిజెపిలో చేరిన విజయ్ కుమార్

### -చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్‌పై కన్ను



జేపి నడ్డా సమక్షంలో బిజెపిలో చేరిన విజయ్ కుమార్



విజయ్ కుమార్‌కు పార్టీ సభ్యత్వ నమోదు పత్రం అందజేస్తున్న తరుణ్ చుగ్

**శంషాబాద్ ఆగస్టు26,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకుడు పారిశ్రామికవేత్త వి.టి విజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా,తెలంగాణ బిజెపి వ్యవహారాల ఇంచార్జీ తరుణ్ చుగ్ సమక్షంలో బిజెపిలో చేరారు.భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయి నేతలతో సత్సంబంధాలు ఉన్న ఆయన చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ నుండి రంగంలో దిగాలని యోజనలో ఉన్నట్లు సమాచారం.గురువారం సాయంత్రం న్యూఢిల్లీలో పార్టీలో చేరిన ఆయనకు తరుణ్ చుగ్ పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు.రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చిన విజయ్ కుమార్ ఉమ్మడి చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సుపరిచితుడు దివంగత కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజకీయ కురవృద్ధుడిగా పేరుపొందిన సీనియర్ పార్లమెంటేరియన్ తులసి రామ్ చిన్న కుమారుడు విజయ్ కుమార్ తెలంగాణ తొలి తరం ఉద్యమంలో పాల్గొన్న తులసి రామ్ పెద్దపల్లి కరీంనగర్ ,నాగర్ కర్నూల్ నియోజకవర్గాల నుండి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు.మొదటి దశ ఉద్యమం సమయంలో తెలంగాణ ప్రజా సమితి నుండి ఎంపిగా ఎన్నికయ్యారు.ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి కరీంనగర్ లోక్ సభకు ప్రాతినిధ్యం వహించారు.తెలుగు దేశం పార్టీ తరపున,నాగర్‌కర్నూల్,పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించారు.తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించిన అనంతరం జరిగిన మొదటి ఎన్నికలో తులసి రామ్,చెవెళ్ల ఉమ్మడి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి చవి చూశారు.ఆయన పెద్ద కుమారుడు వీటి ప్రకాష్ రాజేంద్రనగర్ మున్సిపల్ మొట్టమొదటి చైర్మన్‌గా పని చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గగన్ పహాడ్ ప్రాంతానికి చెందిన విజయ్ కుమార్,ఇంతకాలం వ్యాపారం మీద దృష్టి పెట్టిన విజయ్ కుమార్ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు.దీనితో ఆయన భారతీయ జనతా పార్టీలో చేరి ఎన్నికల బరిలో నిలవాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది,నిన్న సాయంత్రం బిజెపిలో చేరిన ఆయనకు పెద్ద ఎత్తున అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### -సీరియస్‌గా తీసుకోవాలి..భయపడాల్సిన పని లేదు
### -టిజిటిఎ వ్యవస్థాపక అధ్యక్షులు లచ్చిరెడ్డి
### -పాల్గొన్న టిజిటిఏ అధ్యక్షులు రాములు
### -కీసర ఆర్డీఓ కార్యాలయం వద్ద విఆర్‌ఏల నిరసన



కీసర ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగిన విఆర్‌ఏల ధర్నాలో మాట్లాడుతున్న టిజిటిఏ వ్యవస్థాపక అధ్యక్షులు లచ్చిరెడ్డి, పాల్గొన్న టిజిటిఏ అధ్యక్షులు రాములు, పలువురు నాయకులు, విఆర్‌ఏలు

**కీసర, ఆగస్టు 26, ప్రభాతవార్త**

విఆర్‌ఏలకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరటం జరుగుతుందని, సమస్య పరిష్కారం కోసం విఆర్‌ఏలు సీరియస్‌గా తీసుకోవాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని సమస్యకు పరిష్కారం దక్కుతుందని టిజిటిఏ వ్యవస్థాపక అధ్యక్షులు లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కీసర ఆర్డీఓ కార్యాలయం వద్ద విఆర్‌ఏల నిరసనల మహా ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగ లచ్చిరెడ్డి మాట్లాడుతూ చేతకాకుంటే తిరగబడాల్సి వస్తుందని, రాష్ట్ర నాయకులను, రెవెన్యూ సంఘాల నాయకులను నిలదీయాలని విఆర్‌ఏలకు సూచించారు. మీరు ఉద్యోగాలు చేస్తూ కార్యాలయాల్లో ఉంటారు. మేము రోడ్డుమీదకు రావాలా అంటూ నిలదీయాలని, సమ్మెను మరింత తీవ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు ఎక్కడ పోవని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. 33రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు, రాష్ట్ర నాయకులపై వత్తిడి తీసుకరావాలని ఆయన సూచించారు. తాను డిప్యూటీ కలెక్టర్ పదవికి రాజీనామా చేశానని, అయితే ఆమోధించలేదని, అదే రాజమార్గంలో వస్తుందని, ఒక సారి ఉద్యోగం వచ్చిందంటే తీసివేయటానికి ఎవరి నుంచి కాదని ఆయన స్పష్టం చేశారు. విఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే విఆర్ఓను వ్యవస్థను తొలగించారు. ఇక విఆర్‌ఏల సమ్మె 33రోజులు కావస్తున్నా ప్రభుత్వం నుంచి పిలుపు రాకపోవటం భాదాకరమని అన్నారు. విఆర్‌ఏలు రాష్ట్ర వ్యాప్తంగా 23వేల మంది ఉన్నారన్నారు. పూర్వం నుంచి రెవెన్యూ వ్యవస్థ ఉంది. దీనిని కనుమరుగు చేయటానికి కుటిల రాజకీయం జరుగుతుందన్నారు. విఆర్‌ఏలు పేస్కేల్ అడుగుతున్నారని అదీ సిఎం హామీ ఇచ్చిందేనని అన్నారు. విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ అధ్యక్షులు రాములు, కీసర ఆర్డీఓ డివిజన్‌లోని అన్ని మండలాల నుం చి విఆర్‌ఏలు సమ్మె నిరసన ధర్నాలో పాల్గొనటం జరిగింది. కీసర ఆర్డీఓ కా ర్యాలయం వద్ద సమ్మె చేస్తున్న విఆర్‌ఏలకు జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు విచ్చేసి వారికి సంఘీభావం తెలిపారు.

## టీచర్ పోస్టులు ఎందుకు భర్తీ చేయట్లేదు?

### -సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేక.. మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను ఎందుకు భర్తీ చేయట్లేదని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేక రాసినట్లు ఆయన తెలిపారు. నిరుద్యో యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ప్రతి ఎన్నికల్లో చెప్పే టీఆర్ఎస్ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల పైచిలుకు టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తే ఆరు నెల్లో భర్తీ చేసే వారు ఏండ్ల తరబడి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను ఎందుకు భర్తీ చేయరని ఆయన విమర్శించారు. స్కూల్స్‌లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉండటం మూలంగా విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ సర్కార్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేజీ టూ పీజీ ఉచిత వద్యను అందజేస్తామని ఎన్నికల మెనిఫెస్టోలలో పెట్టి సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని వాపోయారు. వెంటనే ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయకుంటే నిరుద్యో యువత తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి సన్మానం

**వెల్దుర్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వెల్దుర్తి మండలం దామరంచ గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డిని తూప్రాన్ సీఐ శ్రీధర్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో మంత్రి హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో సర్పంచులు శంకర్‌రెడ్డి, శేఖర్, మల్లేశం, నరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, టీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ బాబు పాల్గొన్నారు.

## కాలాన్ కాంటాల తూకంలో తేడాలు ....!

### -రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దొమ్మాట రవీందర్

**హుస్నాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా రేషన దుకాణాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆహారభద్రతకు సంబంధించిన బియ్యం పంపిణీకి ప్రవేశపెట్టిన కాలాన్ కాంటాల తూకంలో మరీ తేడాలు విపరీతంగా ఉన్నాయని దీనిని నివారించేందుకు సివిల్‌సప్లై శాఖ అధికారులు చొరవ తీసుకుని సరి చేసేలా చూడాలని విజ్ఞప్తి చేయగా సంబంధిత అధికారులను పిలిపించి కమిషనర్ విశ్వనాథ్ ఆదేశించారన్నారు.ఈ విషయంలో రేషన్‌డీలర్ల తూరం విషయంలో సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సూచించారు.ఈ విషయంపై కాలాన్ మిషన్లకు బదులుగా గతంలో పనిచేసిన ఫోనిక్స్ మిషన్లు డీలర్లకు అందించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఇందుకు విజన్‌టెక్ వారు తమ అంగీకారాన్ని తెలిపినట్లు వివరించారు. డీలర్ల విషయంలో సిద్దిపేట జిల్లాలో 704 నూతన కాలాన్‌కాంటాలు మార్చుతామని అగీకరించారని రవిందర్ చెప్పారు.కార్యక్రమంలో దొమ్మాట రవిందర్‌తో పాటు మాటూరి గోపి ఉన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయులకు చక్కటి అవకాశం

**నాగారం ఆగస్టు25,ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా 150 పాఠశాలల నుంచి 300మంది ఉపాధ్యాయులను తమ పార్కులకు ఆహ్వానిస్తున్నామని అతి పెద్ద అమ్యూజ్‌మెంట్ పార్క్ చైన్ వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్ ప్రకటించింది.ఇది వారి సంబంధిత సంస్థల అధిపతి నామినేట్ చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు గౌరవం ఇచ్చేందుకు వండర్‌లా చేపట్టిన ఒక వినూత్న ప్రయత్నం వండర్‌లా పార్కులోకి ఉచిత పార్క్ ప్రవేశంతో పాటు ఉపాధ్యాయులకు అన్ని రైడ్‌లకు యాక్సెస్‌ను అందిస్తుంది.ఈ కార్యక్రమం సెప్టెంబర్ 3 నుంచి 5 వరకు హైదరాబాద్,ఇతర ప్రాంతాలోని పార్కులలో అందుబాటులో ఉంటుందని మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె.చిట్టిలపల్లి తెలిపారు.అదనంగా వండర్‌లా ఆగస్టు29 నుండి సెప్టెంబర్ 5 మధ్య పార్కును సందర్శించాలనుకునే ఉపాధ్యాయుల బుకింగ్‌లపై 20శాతం తగ్గింపును కూడా ప్రకటించింది.మరిన్ని వివరాల కోసం వండర్‌లా వెబ్‌సైట్‌ను సంప్రదించాలని వెల్లడించింది.

## అనుమతి లేకుండా డిజెలు పెట్టొద్దు : సిఐ

**హుస్నాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** హుస్నాబాద్ డివిజన్‌లో అనుమతులు లేకుండా డీజేలు నడపవద్దని హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ డీజే ఆపరేటర్లను హెచ్చరించారు. శుక్రవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ సర్కిల్‌లోని డిజె నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుచేసిన ఆయన ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌తో కలిసి మాట్లాడుతూ డిజె నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా డీజెలు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం



**చౌడపూర్ ఆగస్టు26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కోస్గి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న మరికల్ పాఠశాలలో చదివిన చిన్న నాటి స్నేహితులు (1996-97) కలిసి మృతుడి కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం అందించారు.అలాగే కొన్ని రోజుల క్రితం మృతి చెందిన మరికల్ గ్రామానికి చెందిన జోగు నరసింహులు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకట స్వామి, రాజు,పోలీస్,యాదయ్య,నర్సింలు,సంతూ,రాజేష్,నరేందర్ వెంకట స్వామి,ఉదయ్,సత్యం,పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని పారిశుధ్య కార్మికుడు మృతి

### -మున్సిపల్‌లో ఉత్తమ కార్మికుడు..ఆర్థికసాయం అందజేత

**ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:** గుర్తుతెలియని వాహనం ఢీకొని మున్సిపల్ పారిశుద్య కార్మికుడు మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో పారిశుద్య కార్మికునిగా పనిచేస్తున్న మైసమ్మగుట్ట కాలనీకి చెందిన కట్ట నర్సింహ్మా (50) గురువారం ఉదయం విధులు నిర్వహించేందుకు మున్సిపల్ కార్యాలయానికి సైకిల్‌పై వెళ్తూ జాతీయరహదారి దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన నర్సింహ్మాను ఘట్‌కేసర్ కమ్యూనిటీకి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి రలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ చంద్రాబాబు తెలిపారు. పోస్టు మార్టమ్ అనంతరం శవాన్ని మైసమ్మగుట్ట కాలనీలోని ఇంటికి తీసుకురాగా విషయం తెలుసుకున్న ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ వసంత, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులు చేరుకొని మృతదేహంపై పూలమాళ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మున్సిపల్‌లో ఉత్తమ పారిశుద్య కార్మికునిగా గుర్తింపు తెచ్చుకున్న నర్సింహ్మా రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంపై వారు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులను ఓదార్చారు. మున్సిపల్ నుంచి పదివేలు, చైర్‌పర్సన్ మరో పదివేల రుపాయలను అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి : ఎస్ఐ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వినాయక మండపాలను ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినాయ విగ్రహ మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, మండపాలు ఏర్పాటునుండి నిమజ్జనం వరకు అన్ని వివరాలను పోలీసులకు తెలియ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రద్యుమ్నారెడ్డి వర్ధంతి

**శివ్వంపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:** నర్సాపూర్ తాలుకా సమితి మాజీ అధ్యక్షుడు స్వర్గీయ ప్రద్యుమ్నారెడ్డి ప్రథమ వర్ధంతిని రత్నాపూర్ గ్రామంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వై.రమణాగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు లాయక్, ఎంపీటీసీ సభ్యులు వాణి రామ్మోహన్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూర్యం చౌహాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు బండారి గంగాధర్, కల్లూరి వెంకటేష్, మన్నె నర్సింలు, మర్రి మహేందర్‌రెడ్డి, వేమారెడ్డి,శేఖర్‌గౌడ్ పాల్గొని ప్రద్యుమ్నారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## బండి సంజయ్ పాదయాత్రలో పాల్గొన్న బుక్క వేణుగోపాల్



**శంషాబాద్ ఆగస్టు26,ప్రభాతవార్త :** వరంగల్‌లో బిజెపి తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేసి తీరుతామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు బుక్క వేణుగోపాల్ ప్రకటించారు.బిజెపి చీఫ్ బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రతో టిఆర్ఎస్ పునాదులు కదులుతున్నాయని అందుకే అడుగడుగునా ఆయన యాత్రకు ఆటంకాలు కలిగిస్తూ అధికార దుర్వినియోగం చేస్తూ యాత్రను నిలిపివేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన న్యాయం ధర్మం తమ పక్షాన ఉన్నదని పేర్కొన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో భారీ బహిరంగ సభను ఏర్పాట్లు చేయబోతున్నామని తెలిపారు.ఈ బహిరంగ సభకు బిజెపి కార్యకర్తలు ప్రజలు ఉప్పెనల తరలిరావాలని పిలుపునిచ్చారు.బండి సంజయ్ కుమార్ పాదయాత్రలో ఆయనకు కలిసి సంఘీభావం తెలిపిన వారిలో బిజెపి నాయకులు నాన్నవాళ్ల కుమారి యాదవ్,బొక్క ప్రవీణ్,బుక్క కృష్ణ,మండే కుమార్ యాదవ్,కనకమామిడి కిట్టు నాగేష్ గౌడ్,శివ ముదిరాజ్,తదితరులు ఉన్నారు.

## రోజురోజుకు పెరుగుతున్న విఆర్‌ఏల నిరసనల హోరు

**శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌ఏలకు పే స్కేల్ ఇవ్వాలంటూ కొనసాగుతున్న సమ్మె రోజురోజుకు పుంజుకుంటుంది. రెండు రోజుల కీసర ఆర్డీఓ కార్యాలయం వద్ద జరుగుతున్న విఆర్‌ఏల నిరసన సమ్మె కార్యక్రమంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు చెందిన వారు విఆర్‌ఏలు పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ సిఎం అసెంబ్లీలో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. పేస్కేలు ఇవ్వాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. 55ఏళ్లు నిండిన వారికి విఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు,పెన్షన్ ఇవ్వాలన్నారు. చనిపోయిన విఆర్‌ఏ ల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని రెండు మండలాల విఆర్‌ఏలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొంటున్నారు.

## పాఠశాల నిర్వహణ నిధులను వెంటనే విడుదల చేయాలి

### -మేడ్చల్ జిల్లా ఎస్‌టియుటిఎస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 26, ప్రభాతవార్త**

పాఠశాల నిర్వాహణ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, అన్ని పాఠశాలలకు పారిశుద్య సిబ్బందిని కేటాయించాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్‌టియుటిఎస్ ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు పాఠశాలల్లో నిర్వాహణకు అవసరమగు నిధులు ప్రభుత్వం విడుదల చేయలేదని అన్నారు. అన్ని పాఠశాలల్లో జీరో అకౌంట్‌తో నడుస్తున్నాయని, మూడు నెలలుగా ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో కనీస వసతులు నీరు, పాఠశాల పరిశుభ్రత, మౌలికవసతుల నిర్వాహణకు నిధులు లేక ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మధ్యాహ్నబోజనం కోసం పాఠశాల పరిశుభ్రత కోసం అవసరమం నీటి నిర్వాహణలో మోటారు రిపేర్ అయినా, పైపులు రిపేర్ కొరకు ఇతర అవసరాల ప్రధానోపాధ్యాయులు డబ్బులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో ప్రభుత్వం పరిశుభ్రత బాధ్యత గ్రామపంచాయతీలకు, జిహెచ్ఎంసి, మున్సిపల్ సిబ్బందిని పాఠశాల పరిశుభ్రత బాధ్యతను చేపట్టాలని సూచించటం జరిగిందన్నారు. అయినప్పటికీ కేవలం కొన్ని చోట్ల పాఠశాలలకు సిబ్బందిని కేటాయించటం లేదన్నారు. సిబ్బంది లేరని, గ్రాంట్ లేదని వందల మంది విద్యార్థులు ఉన్న చోట పరిశుభ్రత మూత్రశాలల నిర్వాహణకు ఇబ్బందిగ మారిందన్నారు. మరుగుదొడ్ల పరిశుభ్రతకు ఫినాయిల్‌తో కడగాల్సి ఉంటుందని తరగతి గదులు శుభ్రం చేయాల్సి ఉంటుందని నిధులు లేక ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. అన్ని వర్గాల పిల్ల లు,పేదలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటారని, అయితే మౌళిక వస తులు, పరిశుభ్రతకు పాఠశాలల నిర్వాహణకు నిధులు ఇవ్వాలని వారు కోరారు.

## బస్సుల రాకపోకలకు వీలుగా రోడ్డు మెరుగు

### -వాహనదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు

**ఘట్‌కేసర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రైల్వేవంతెన పిల్లర్ల వద్ద రోడ్డుకు మరమ్మత్తులు చేసి ఆర్టీసీ బస్సుల రాకపోకలకు వీలుగా ఏర్పాట్లు చేశామని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వే వంతెన పిల్లర్ల చుట్టూ గుంతలు ఉండటంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కల్గుతుండగా శుక్రవారం మరమ్మత్తు పనులను చేయించారు. పిల్లర్ల వద్ద రోడ్డు సరిగ్గా లేదని జిల్లా సర్వీసు బస్సులు పట్టణంలోకి రాకుండా బైపాస్ రహదారి మీదుగా వెళ్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈమేరకు చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు దగ్గరుండి గుంతల్లో కాంక్రీటు వేయించి రోడ్డురోలర్‌తో చదును చేయించి రహదారిని మెరుగుపరిచారు. జిల్లా బస్సులు శనివారం నుంచి బస్‌టెర్మినల్‌కు వచ్చి మాధవరెడ్డి వంతెన మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు ఆమె తెలిపారు.



వంతెన పిల్లర్ల వద్ద రోడ్డు చదును చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -ఎఎస్ఐ లక్ష్మణ్

**చిన్నశంకరంపేట,ఆగస్టు 26,ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఏఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో యువజన సంఘాలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వ కూడదని, చరవాణికి వచ్చే ఓటీపీలను ఎవరితోను పంచకూడదని, బహుమ తులు గెలిచారు అని, కింద ఇచ్చిన లింక్‌ను క్లిక్ చేయండి అనే వచ్చిన సందేశాలను వెంటనే తిరస్కరించాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయాం అని తెలిసిన వెంటనే 1930 నెంబరుకు ఫోన్ చేసి కంప్లైంట్ ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో యువజన సంఘాలు, యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, Basheerbagh Branch Hyderabad, is dealing with financing business in the course of business **Sri DIDDELA MAHENDER S/O. SRI DIDDELA LINGULA** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the piece and parcel of Open Plot No.40, admeasuring 672-00 Square Yards in Survey Nos.126, 127, 146/A & 146/D, situated at Maheshwaram Village and Mandal, Ranga Reddy District under Maheshwaram Grampanchayat and bounded by: NORTH:- Land of Ch.Raju and others, SOUTH:- 33'-0" Wide Road, EAST:- Road & Vendors Property, WEST:- Land of Ch.Raju and others, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat No. 5
Baghlingampally,
Hyderabad-500044
Email:Nagasri valli@yahoo.co.in
**Mobile: 9395375845**

## మొయినాబాద్ మండలానికి బస్సులు పెంచాలి

**ఎబివిపి శంషాబాద్ కన్వీనర్ షాపూరం శ్రీకాంత్**


మహిదీపట్నం డిపో మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎబివిపి నాయకులు

**మొయినాబాద్ అగస్టు 26, ప్రభాతవార్త :** ఆర్‌టీసి బస్సుల సంఖ్యను పెంచాలని మొయినాబాద్ మండల ఎబివిపి, శంషాబాద్ కన్వీనర్ షాపూరం శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిదీపట్నం డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్బంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... కరోనా కారణంతో మండలంలోని పలు గ్రామాలకు బస్సు సర్వీసులను నిలిపివేశారు, కాని నేటికి కొన్ని గ్రామాలకు మాత్రమే బస్సు సర్వీసులను కొనసాగిస్తున్నారు, అదేవిధంగా మండలంలోని చాల మంది యువత, ఉద్యోగస్తులు, విద్యార్థులు హైద్రాబాద్‌కు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు, మండలంలోని బస్సుల కోరత ఉండడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, సరైన సమయానికి విధులోక్కి, కళశాలకు వెల్లకుండ చాలా ఇబ్బందులకు పడుతున్నారని ఈ సందర్బంగా వారు మహిదిపట్నం డిఫో మేనేజర్‌ను కలసి నిత్యం మండలంలోని ప్రయాణికుల సంఖ్యను బట్టి బస్సుల సంఖ్యను పెంచి ఆర్‌టీసి పై ఆదారపడి ప్రయాణం కోనసాగిస్తున్నవారికి సకాలంలో బస్సులు అందుబాటులో ఉండడానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు,కార్యక్రమంలో, అజేయ్, వినేయ్, వంశీ మధు,మల్లేష్,వెంకటేష్, మాధవ్, శ్రీనథ్, విశ్వనాథ్, రమేష్ పాల్గోన్నారు,

### 30లోగా దరఖాస్తులు చేసుకోవాలి: సర్పంచ్ హబీబుద్దీన్

**యాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

ఈ నెల 30వ తేదీ లోగా కొత్త పెన్షన్లకు ధరఖాస్తులు చేసుకోవాలని కొత్తపల్లి సర్పంచ్ హబీబుద్దీన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 57 సంవత్సరాలు నిండిన వృద్దులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఈ నెల 30 తేదీ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 57 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు ఆసరా పెన్షన్ల అవకాశం కల్పించినందున అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి


టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమ దృశ్యం

**యాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

మండలంలో శుక్రవారం టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాములు, కోశాధికారి జగన్నాథంలు ముఖ్య అతిథులుగా పాల్గొని మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సంక్షోభం పరిష్కారానికి ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తీసుకుని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా బదిలీలు, ఏడేళ్లుగా పదోన్నతులు, 17 ఏళ్లుగా పర్యవేక్షణ నియామకాలు లేక పాఠశాల విద్యా వ్యవస్థలో సం క్షోభం నెలకొందన్నారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల కొరత ఉందని దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అందుకోసం వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉపాధ్యాయ పోస్టులను డిఎస్సీ ద్వారా నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. దీనిని అమలు చేయడం కోసం సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంటల పరిశీలించిన వ్యవసాయ కమిషనర్



**మొయినాబాద్ అగస్టు 26, ప్రభాతవార్త :** మండలంలోని వ్యవసాయ పంటల కార్యక్రమాన్ని అజీజ్‌నగర్, నక్కలపల్లి గ్రామాలను వ్యవసాయ కమిషనర్ కార్యాలయం డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జోతీర్మయులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎఈవోలు ఆన్‌లైన్ నమోదు చేస్తున్న పంటల కార్యక్రమాన్ని ఏవిధంగా నమోదుచేస్తున్నారని పరిశీలించామన్నారు, వానకాలం 2022లో వేసిన పంటల వివరాలు గ్రామాల్లో పంట పోలాల సర్వేనెంబరు వారిగా ఎన్నిరకాల పంటలు, మొత్తంగా ఎన్ని పంటలు వేసారో పక్కాగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని త్వరగా పంటల నమోదు ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు, రైతుల కోరకు పంటల వివరాలను నమోదుచేసుకోవాలని సూచించారు, రైతులు కూడ పంటల నమోదు చేయించికోవాలని ఈ సందర్బంగా సూచించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రాగమ్మ నక్కలపల్లి సర్పంచ్ స్వప్న అంజయ్య గౌడ్, ఏఈవోలు కుమార్ సునిల్, రైతులు తధితరులు పాల్గోన్నారు,

### సొంత గూటికి చేరిన మల్కాజ్‌గిరి టిడిపి నాయకులు ఈశ్వరయ్య

**యాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

జూలై నెలలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్కాజ్‌గిరి సీనియర్ నాయకులు గుండెల్లి ఈశ్వరయ్య టిడిపి సీనియర్ నాయకులు, అయ్యవారిగూడ ఉపసర్పంచ్ నక్క మహేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో తిరిగి శుక్రవారం స్వంత గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ఎంతో మంది కార్యకర్తలు పనిచేయడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఎన్‌టిఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.

### గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి: సర్పంచ్ కావేరి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:**

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కరానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు అవుశాపూర్ గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో డ్రైనేజి కాలువ మరమ్మత్తు పనులను సర్పంచ్ కావేరి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న డ్రైనేజి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి నిత్యం కృషి చేస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. సర్పంచ్ వెంబడి బీజేపీ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి ఉన్నారు.


అవుశాపూర్‌లో డ్రైనేజి కాలువ మరమ్మత్తు పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ వై. కావేరి.

# పండుగలతో పరేషాన్ - విద్యాభోదనలో వెనుకంజ

**యాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పండుగలు, పబ్బాల పేరిట భోదన సరిగా జరగక పాఠ్యాంశాలలో వెనుకంజలో ఉంటున్నారని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల పేరిట 15 రోజులు జాప్యం జరిగింది. బోనాల పేరుతో రెండు రోజులు, వినాయక చవితి వస్తూనే ఉంది. దసరా సెలవులు ఇలాంటి జాప్యంతో పాఠశాలలో విద్యాభోదన సరిగా జరగక ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని పలువురు భావిస్తున్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థపై ఆంక్షలు, సెలవులు, ఇతర కార్యక్రమాల ప్రభావం చూపరాదని పలువురు కోరుకుంటున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫామ్‌లో నాణ్యత లేదని, ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫామ్ అందించడంలో ఇబ్బందులు ఉంటే విరమించుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు ఖర్చు విడుదల చేయాలని కోరుతున్నారు. యూనిఫామ్ అంటే అందరికీ ఒకేలా ఉండాలి కానీ వేర్వేరుగా ఉండడంతో తీవ్ర అసంతృప్తి విద్యార్థుల్లో తెలుస్తుంది. 100 మంది విద్యార్థులకు ఐదు మూత్రశాలలు ఎలా సరిపోతాయని పలువురు ప్రభుత్వ తీరును బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మౌళిక వసతులు కల్పించడంలో కూడా విఫలమవుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠ్య పుస్తకాలు అందించడంలో కూడా గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చాలా వెనుకంజలో ఉందని చాలా మంది విద్యార్థులకు అందలేదని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాను రాను ప్రభుత్వ పాఠశాలలు నిర్లక్ష్యం నీడన ఉంటున్నాయని, ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి ఇస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ అధిక నిధులు కేటాయించి ఆదర్శంగా తీర్చిదిద్దాలని నిరుపేదలు కోరుకుంటున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఆదర్శంగా తీసుకుని నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలని కోరుతున్నారు.



యాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం

# ప్రజల మధ్య మతచిచ్చు పెడుతున్న బిజెపి

-టిఆర్ఎస్ మోసపూరిత హామీలను ప్రజలు గమనిస్తుండ్రు
-షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్


నర్సప్పగూడలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ ఆగస్టు26,ప్రభాతవార్త :**

తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తుంటే బిజెపి నాయకులు రాజకీయ లబ్ధి కోసం మత చిచ్చుపెడుతున్నారని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ ఆరోపించారు.శుక్రవారం నందిగామ మండల నర్సప్పగూడలో మాట్లాడుతూ.....అన్నదమ్ములా కలిసి మెలసి జీవనం గడుపుతున్న నేపథ్యంలో ముస్లీం సోదరులు ఆరాధ్య దైవంగా కొలిచే మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం క్షమించరానిదన్నారు.అబద్దాల కోరు.మాయల మరాఠీ కెసిఆర్ మోసపూరిత వాగ్దానాలను మునగోడు ప్రజలు గమనిస్తున్నారుని బిజెపి ,టిఆర్ఎస్ నాయకులకు ఉప ఎన్నికలో వాతలు పెట్టడానికి సిద్దమవుతున్నారని అన్నారు.ఎన్ని డబ్బులు పంచిన ,ఇంటికి కిలో చొప్పున బంగారం పంచిన మునుగోడులో టిఆర్ఎస్-బిజెపిలు ఓటమిని చవి చూడక తప్పదన్నారు.అవినీతి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,నేతృత్వంలో తెలంగాణలో క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతుందన్నారు.కెసిఆర్ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్ల గడుస్తున్న కొత్త రేషన్ కార్డులు ,పింఛన్లు,డ్వాక్ర మహిళలకు సున్నా వడ్డీ రుణాలు ,పోడు భూములకు పట్టాలు,డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని,కేజీ టూ పీజి ఉచిత విద్య,దళితులకు మూడెకరాల భూమి,ఇంటికో ఉద్యోగం వంటి హామీలను నెరవేర్చలేదని అన్నారు.శంకర్ వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య,నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణలు ఉన్నారు.

# పాఠశాల విద్యాభివృద్ధికి సహకరించాలి

**జెడ్పిహెచ్ పాఠశాల శేరిగూడ విద్యాకమిటీ**

**ఇబ్రాహింపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త**

పాఠశాల విద్యాభివృద్ధికి అందరూ సహకరించాలని విద్యాకమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో డిఈ యాదయ్య, కౌన్సిలర్ సునీతవెంకట్‌రెడ్డి, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ సురేందర్, అల్వార్ వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇబ్రాహింపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో శుక్రవారం విద్యాకమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందించి విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేయాలని అన్నారు. ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సురేందర్ పాఠశాలకు సిసి కెమెరాల నిమిత్తం రూ.50వేల చెక్కును అందజేయగా, ఇబ్రాహింపట్నం డీఈ యాదయ్య పదిలో జిపిఏ సాధించిన దాక్షాయని, బాసరలో ప్రవేశం పొందిన విద్యార్థులు శిరీష్, చరితలను సత్కరించి నగదును పారితోషకంగా అందజేశారు. ఈ సందర్భంగా శేరిగూడ 14వ వార్డు కౌన్సిలర్ సునీతవెంకటరెడ్డి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయగా, అల్వాల్ వెంకట్‌రెడ్డి టై,బెల్టులు, ఐడికార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ లింగమూర్తి


పాల్గొన్న విద్యార్థులు

# లబ్ధిదారులకు నూతన ఆసరా పెన్షన్లు అందజేత


లబ్ధిదారులకు నూతన పెన్షన్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే

**దౌల్తాబాద్,ఆగష్టు 26,ప్రభాతవార్త:**

అనేక సంక్షేమ పథకాల అమలుతో సీఎం కేసీఆర్ పేదల పెన్నిధిగా మారారని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో శుక్రవారంరోజు లబ్దీదారులకు 1,371 నూతన ఆసరా పెన్షన్‌లను ఎమ్మెల్యే అందజేశారు.మండలంలోని ఆయా గ్రామాల వారిగా అల్లాపూర్ 23, అంత్వార్ 51,బాలంపేట్ 73,బండివాడ 02,బిచ్చాల్ 64,చెల్లాపూర్ 47,చంద్రకల్ 55,దేశాయిపల్లి 08,దేవర్‌ఫస్లవాద్ 56,దౌల్తాబాద్ 178,ఈర్లపల్లి 38,గోకఫస్లవాద్ 101,గుండెపల్లి 48,గుండాల్ 29,ఇందాపూర్ 19,కౌడీడ్ 20,కుదుర్మళ్లా 77,కుప్పగిరి 30,లొట్టిగుంటతాండా 19,మాటూర్ 59,నాగసార్ 24,నర్సాపూర్ 18,నందారం 23,నంద్యానాయక్‌తాండా 24,నీటూర్ 52,పోల్కంపల్లి 44,ర్యాలగుట్టతాండా 12,సంగాయిపల్లి 10,సూల్తాన్‌పూర్ 48,సూరాయిపల్లి 31,తిమ్మరెడ్డిపల్లి 56,ఊరగుంట 02,యాంకి 30 నూతన పెన్షన్‌లను మండల పరిధిలోని బాలంపేట్,గోకఫస్లావాద్,దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో,నీటూర్,కుదురుమళ్లా క్లస్టర్లలో లబ్దిదారులకు అందజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపతి అని,దేశంలో ఎక్కడలేని విధాంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్,జడ్పీటీసీ కోట్లమహిపాల్,వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి,ఎంపీడీఓ తిరుమలస్వామి,అధికారులు,మండల నాయకులు,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ


ఘట్‌కేసర్ జడ్పీబాలికల పాఠశాలలో బస్‌పాస్‌లను అందజేస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, కౌన్సిలర్ రవీందర్

**ఘట్‌కేసర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు ఉచిత బస్‌పాసులను పంపిణీ చేశారు. జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు-మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో 200 మంది బాలికలకు సంబంధించిన బస్‌పాస్ సర్వీస్ చార్జ్‌లను రూ.50ల చొప్పున చెల్లించగా ఆర్టీసీ అధికారులు పాస్‌లు జారీ చేయడంతో ఆయన చేతుల మీదుగా అందజేశారు. కౌన్సిలర్ కుతాడి రవీందర్ ద్వారా 50 పాసులు, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్ 50, కూసపాటి పద్మారావు 50, మామిండ్ల మల్లేశ్ 50, మామిండ్ల రమేశ్‌లు 50 పాసులకు సర్వీస్‌చార్జీలు చెల్లించగా విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఉప్పల్ డిపో సహాయ మేనేజర్ మంజులదేవి మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిపో టీఐ రాయుడు, సిబ్బంది ఆర్.రాంచందర్, ఆర్.శ్రీనివాస్, పి.నాగరాజు, జి.శ్రీనివాస్, నాయకులు గాజుల వీరేందర్, మానుక కుమార్, టీజర్లు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలపై బిజెపి పోరాటం: ఎంపిపి

**ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో సాగుతున్న అవినీతి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బిజెపి పోరాటం చేస్తుందని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. చౌదరిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని విజయసాయికాలనీలో శుక్రవారం పలువురు మహిళలు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. కాలనీ నాయకురాలు స్వప్నతో పాటు స్థానిక మహిళలు చేరగా ఎంపిపి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, రైతులను మోసం చేస్తూ రాచరిక పాలన సాగిస్తుందని అవినీతి పాలన అంతం కావాలంటే బిజెపి అధికారంలోకి రావాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బసవ రాజుగౌడ్, కొత్త బాలుయాదవ్, కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, అరుణ్‌కుమార్, మనోజ్ కుమార్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపిపి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరుతున్న స్వప్న తదితరులు

## బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**యాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నంది వనపర్తి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పోలోజు శంకరయ్యాచారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాదిత కుటుంబానికి తన వంతు సహాయం ఎల్లవేళలా అందజేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నక్క మహేందర్ యాదవ్, రామకృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


శంకరయ్యాచారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దూదిమెట్ల బాలరాజుయాదవ్

### కమ్యూనిస్టు రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలి



**మొయినాబాద్ అగస్టు 26, ప్రభాతవార్త :**

భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభ సెప్టెంబర్ 4 తేది నుండి 7వ తేది వరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని జరిగే బారి బహిరంగ సభను విజయంవంతం చేయాలని మొయినాబాద్ మండల కేంద్రంలోని తహాశిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. రామస్వామి, తెలంణ రాష్ట్ర రైతు సంఘం అద్యక్షుడు ప్రభులింగం, కార్యదర్శి శ్రీనివాస్ పార్టీ నాయకులు గోడ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే 3వ భారి బహిరంగ సభ అని గ్రామ గ్రామాల నుండి వందలాది మంది ఏకమై సభను విజయ వంతం చేయాలని డిమాండ్ చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశం లో, ఇటు రాష్ట్రంలో పేదల పై నిత్యావసర ధరలను పెంచి పేదల బ్రతుకులను బుగ్గిపాలు చేసి రాజ్యమేలుతున్నారని అన్నారు, ఈ సభ ద్వార రాష్ట్ర టిఆర్ఎస్ రాజరిక పాలనను అంతమోందించే దిశగా వేలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల సిపిఐ కార్యదర్శి సత్తిరెడ్డి, శాబాద్ మండల కార్యాదర్శి నక్కల జంగయ్య, కార్యకర్తలు, నాయకులు ఎం. పీటర్, ఎం నర్సింలు, అసైండ్ భూమి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అద్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు,

## పాఠశాలకు విద్యాసామాగ్రి బహూకరణ



విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు.

**షాద్‌నగర్, ఆగస్టు 26, (ప్రభాతవార్త) :**

వాసవి క్లబ్ షాద్‌నగర్ వారి ఆధ్వర్యంలో దాతలు కొత్తూరు ఎంపీడీఓ శరత్‌చంద్రబాబు, దండు వాసు సహకారంతో హైదరాబాద్ కొత్తపేటలో ఉన్న రాధా ఇన్స్‌ట్యూట్ ఫర్ మెంటలీ రిటైర్డ్‌లో విద్యా సామాగ్రిని శుక్రవారం బహుకరించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు పాత సుదర్శన్ సూచన మేరకు ఇంటర్నేషనల్‌లో గల క్లబ్‌లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు క్రీడా సామాగ్రి వాసవి క్లబ్ షాద్‌నగర్ అధ్యక్షుడు బాలరాజేష్ అధ్యక్షతన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల నిర్వాహకురాలికి దాతల సహాయంతో రూ.21వేల విలువ గల విద్యా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహకులు దాతలు, వాసవి క్లబ్ షాద్‌నగర్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ చంద్రమౌళి, క్లబ్ కార్యదర్శి గార్లపాటి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి జడ్పిటిసి ఆర్థిక సహాయం

**కడ్తాల్, అగస్టు 26, ప్రభాతవార్త :**

కడ్తాల్ మండలం సలార్‌పూర్ గ్రామానికి చెందిన గల్ల నరసింహ్మా అనారోగ్యంతో మృతి చెందరు విషయం తెలుసుకున్న కడ్తాల్ జెడ్పీటీసీ రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభిద్ధిశాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి నరసింహ్మా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ, 5వేలు. యంపిటిసి సభ్యులు ప్రియ రమేష్‌లు రూ,3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థనిక సర్పంచ్ విజయలక్ష్మి శంకర్‌నాయక్, కృష్ణయ్యయాదవ్, మాజీ ఎంపీపీ సువాలి పంతునాయక్, నాయకులు పాండు, గోపాల్, కుమార్, జంగయ్య, శ్రీను, డాక్య, పుల్‌సింగ్, రఘు,ఉన్నారు.

## పీకిన మొక్కలను నాటించిన ఎంపిడివో


మొక్కలను నాటుతున్న వ్యక్తి

**బషీరాబాద్,ఆగష్టు 26,ప్రభాతవార్త:**

అవెన్యూ కార్యక్రమంలో భాగంగా ఇందార్చెడ్ గ్రామంలో రోడ్డుకు పక్కన నాటిన మొక్కలను నావంధ్గీ గ్రామానికి చెందిన మంగలి అంజిలప్ప మొక్కలను పీకేయడంతో విషయం తెలుసుకున్న బషీరాబాద్ ఎంపీడీవో రమేష్ శుక్రవారం నాడు ఆ వ్యక్తితో దాదాపు 40 మొక్కలను తిరిగి నాటించినట్లు తెలిపారు.ఇకపై ఎవరైనా మొక్కలు పీకిన చర్యలు తప్పవన్నారు.

## పడకల్ గ్రామంలో బోనాల పండుగ


తలకొండపల్లి మండలం పడకల గ్రామంలో దుర్గామాత బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఆగస్టు26,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో నిర్వహించిన బోనాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల యాదవ్ శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గ్రామంలోని దుర్గ మాత బోనాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజలను సుఖసంతోషాలతో ఉండే విధంగా అమ్మవారి ఆశీస్సులు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం అమ్మవారి ఊరేగింపులో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమార్ శంకర్,సర్పంచ్,టిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో :** పడకల్‌లో జరిగిన బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,శ్రీశైలం,జంగయ్య,నరసింహ ,కటిక నరేష్ ముదిరాజ్,రమేష్ నాయక్,గౌస్,సాయినాథ్,శ్రీను నాయక్,తదితరులు ఉన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో :** పడకలోని బోనాల ఉత్సవాలకు మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు ఆచారి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిటిసి,జోగి రమేష్,సర్పంచ్ సిహెచ్ రమేష్

## రైతులకు పసల్ బీమా యోజన అందేవిధంగా చూడాలి

**- రాష్ట్ర వ్యవసాయ కమిషనర్‌కు బిజెపి వినతి**



కమిషనర్‌కు వినతి ప్రతం అందజేస్తున్న బీజేపీ నాయకులు.

**షాద్‌నగర్, ఆగస్టు 26, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గంలో సుమారుగా 7000 మంది రైతులు ఉన్నారని వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన పథకం సక్రమంగా అందే విధంగా చూడాలని షాద్‌నగర్ బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ఫసల్ భీమా యోజన పథకం అమలు తీరులో నియోజకవర్గం చిన్న చిన్న పోరపాట్లు జరుగుతున్నాయని ఈ పోరపాట్ల వల్ల రైతులకు భీమా అందకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు. సంబంధింత అధికారులు స్పందించి ఈ పోరపాట్లు జరగకుండా చూసుకుంటే షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 7000 మంది రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ కమీషనర్‌ను కోరామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహాయాదవ్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రాంపల్లి చెరువును సందర్శించిన అధికారులు, నాయకులు

**-వినాయకుల నిమజ్జనానికి ఏర్పాట్లు : వాణిరెడ్డి**



రాంపల్లి చెరువును సందర్శిస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధుల దృశ్యం

**నాగారం ఆగస్టు26,ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గణపతులను నిమజ్జనం చెయ్యడానికి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రఘువీర్ రెడ్డి,చైర్మన్ ,కమిషనర్ వాణిరెడ్డితో కలిసి శుక్రవారం రాంపల్లి చెరువును సందర్శించారు. వినాయకులను నిమజ్జనం చేసే సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్తగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని చర్చించారు.ప్రమాదాలు జరగకుండా పెద్ద బారికేట్లను ఏర్పాటు చేయాలన్నారు.అదే విధంగా నిమజ్జనానికి అసౌకర్యం లేకుండా క్రేన్స్‌ను ప్రత్యేకంగా వాహనాలు నిలపడానికి పార్కింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కౌన్సిలర్లు నాగేశ్ గౌడ్,బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్,శ్రీనివాస్ గౌడ్,కళావతి యాదగిరి ,ఎస్‌లు,డిఈ రఘు,మున్సిపల్ సిబ్బంది,టిఆర్ఎస్ నాయకులు,పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

**-డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మీ**



వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మీ.

**షాద్‌నగర్, ఆగస్టు 26, (ప్రభాతవార్త) :** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి ఒక్కరు విధులను సక్రమంగా నిర్వర్తించాలని షాద్‌నగర్ డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మీ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని మెడికల్ ఆఫీసర్లకు, హెల్త్ సూపర్‌వైజర్లకు షాద్‌నగర్ డివిజన్ డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మీ మాట్లాడుతూ... వైద్య సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులను పెంచాలని ఆమె సూచించారు. గర్భవతులను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చిన ప్రతి గర్భవతికి అన్ని పరీక్షలు చేయాలని స్పష్టం చేశారు. అడ్వాన్స్ టూర్ డైరీ ప్రకారంగా సబ్ సెంటర్లను విసిట్ చేసి, ఏఎన్ఎంల పనితీరును మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇమినైజేషన్ ప్రోగ్రాం కోవిడ్ వ్యాక్సినేషన్, టీబీ , లెప్రసీ, కేసీఆర్ కిట్లు తదితర అంశాలపై వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ జె.శ్రీనివాసులు, ఆఫీసర్ శ్రీహరి, ఉదయ్ కుమార్, డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**- జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగయ్య**

**కొందుర్గు, ఆగస్టు 26, (ప్రభాతవార్త) :** వచ్చే నెల 4 నుంచి 7వ తేది వరకు శంషాబాద్‌లో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య కోరారు. శుక్రవారం సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలని కొందుర్గు మండల సహాయ కార్యదర్శి ఎ.చెన్నయ్యతో కలిసి జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగయ్య కొందుర్గులో విరివిగా విరాలాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఏ సమస్య వచ్చిన మొదటగా స్పందించేది సీపీఐ పార్టీయేనని, ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. వచ్చే నెల 4 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే సీపీఐ పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎ.చెన్నయ్య, బి.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



విరాలాలు సేకరిస్తున్న సీపీఐ నాయకులు.

## ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్**



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్.

**తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ సూచించారు. శుక్రవారం పోలీసుశాఖ, హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వినాయక చవితి ఉత్సవ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పీ శేఖర్‌గౌడ్, ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, ఉత్సవ సమితి ప్రతినిధులు, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవ వేడుకలలో భాగంగా తీసుకోబోయే చర్యలపై ఉత్సవ సమితి ప్రతినిధులతో చర్చించారు. అనంతరం డిఎస్పీ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి గోడవలు, తారతమ్యాలు లేకుండా వేడుకలు జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు చట్టానికి సహాకరించాలని కోరారు. చట్టాన్ని ప్రజలు ఎవరు చేతుల్లోకి తీసుకుని అవాంతరాలు సృష్టించరాదని, పోలీసులకు సహకరించాలని సూచించారు. ఏద్దైనా అవాంతరాలు జరిగినపుడు ముందుగా పోలీసులకు సమాచారం ఆందించాలని, ఇందులో ఇతరులు జోక్యం చేసుకుని సమస్యను పెంచవద్దని తెలిపారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు ప్రతిఒక్కరు తప్పక పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు తప్పకుండా ఉండాలన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజలకు అసౌకర్యం జరుగకుండా వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. మండపాల వద్ద సినిమాపాటలను, ఇతర మతస్తుల మనోభావాలను కించేపరిచేలా పాటలను పెట్టరాదని, భక్తి పాటలను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డిజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిదంగా వినాయక నిమజ్జన శోభయాత్రను కూడ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకొనేందుకు అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు సంపూర్ణ సహాకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గోన్నారు.

## రాందాస్‌పల్లిలో వైబిఆర్ వెంచర్‌లో బాంబుల మోత

**-అనుమతులు లేకుండా ఇష్టానూసారంగా బాంబులను పేలుస్తున్న వైనం**
**-భయభ్రాంతులవుతున్న సమీప రైతులు, గ్రామ ప్రజలు**





పేలుడు పదార్థలతో బండలను పేల్చి వదిలిన వైర్లు
వైబిఆర్ వెంచర్ ప్రదాన గేటు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి సమీపంలో బాంబుల మోత దడపుట్టిస్తుంది.రాందాస్‌పల్లి గ్రామంలోని వైడిఆర్ వెంచర్‌లో అనుమతులు లేకుండ ఇష్టానుసారంగా బాంబులు పేలుస్తూ బండలను పిండి చేస్తున్నారు.అడ్డగోలుగా జిలిటన్ స్టిక్స్ ఇతర పేలుడు పదార్థాలు వాడి గుట్టలను నేల మట్టం చేస్తున్నారు.బ్లాస్టింగ్ సమయంలో పశువుల కాపర్లు,సమీప రైతులు,గ్రామ ప్రజలు భయం భ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి సమయంలో వైబిఆర్ వెంచర్ యజమాన్యం అక్రమ బ్లాస్టింగ్‌కు పాల్పదుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.అక్రమ బ్లాస్టింగ్‌లకు పాల్పడేవారిపై చర్యలు తీసుకొని బాంబుల మోత నుండి కాపాడాలని రాందాస్‌పల్లి గ్రామ ప్రజలు సంబందిత అధికారులను కోరుతున్నారు.

**చర్యలు తప్పవు : ఇబ్రహీంపట్నం సిఐ సైదులు**

ఈ విషయం తన దృష్టకి ఇప్పుడే వచ్చిదని తన సిబ్బందిని పంపి పరిశీలిస్తాం. అనుమతులు లేకుండా ఇష్టాను సారంగా బ్లాస్టింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం సిఐ సైదులు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆనంద్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**మర్పల్లి ఆగస్ట్ 26 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమె ప్రభూత్వ లక్ష్యం ప్రతి కుటుంబానికి సక్షేమ పథకాలు అందుతున్నాయి.వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం నాడు మర్పల్లి మండలంలోని మొగిలిగుండ్ల,పట్లూర్,గ్రామాలలో నూతనంగా ఏర్పాటు ఆసరా ఫిన్షన్ మంజూరి పత్రాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభూత్వం లో ఎవ్వరు ఇవ్వని పథకాలు మన ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేశారని అన్నారు.వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు వికలాంగులకు గీతా కార్మీకులకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని,57 సంవత్సరాల నుండి దరఖాస్తు చేసుకున్న వారిక నూతన పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.షాది ముబారక్,కళ్యాణలక్ష్మీ,రైతు భీమా వంటి పథకాలను అమలు చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని వారు అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా త్రాగునీరు,సాగునీరు ఆందించడం జరుగుతుందని అన్నారు.పట్లూర్ గ్రామ అభివృద్ధి పనులు విధిగా జరుగుతున్నాయని సర్పంచ్‌ను అభినందించారు. మొగిలిగుండ్లాలో 30,పట్లూర్ లో 182 నూతన ఫించన్లు మంజూరి జరిగాయని తెలిపారు.ఈ సమావేశంలో సర్పంచ్ ఇందిరాఆశోక్,జడ్‌పిటిసి మధుకర్,మండల ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు నాయబ్ గౌడ్,పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి,నాయకులు కోటమర్పల్లి రాజన్న పలువురు నాయకులు పలు గ్రామాల సర్పంచ్‌లు ,ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

## పకడ్బందీగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష

**-పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి**
**-అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలి**
**-నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ**
**-తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్**

**తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఈ నెల 28న ఆదివారం నిర్వహించే కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు. తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలోని మండలాలలో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 1గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 1గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని తెలిపారు. పరీక్షలకు హాజయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ ద్వార హాజరు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. పరీక్ష కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్‌లు, వాచ్‌లు, క్యాలుక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని తెలిపారు. అభ్యర్థులు తమవెంట హల్ టికెట్, పెన్ మాత్రమే తీసుకురావాలని సూచించారు. హల్ టికెట్‌పై పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అంటించుకొని రావాలని, లేనిచో పరీక్షకు అనుమతించరని తెలిపారు. పరీక్ష సమయం ముగిసే వరకు అభ్యర్థులు హాల్‌లోనే ఉండాలని,బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తయ్యాకనే అందరు అభ్యర్థులను ఒకేసారి బయటకు పంపించడం జరుగుతుందని వివరించారు.కోవిడ్ నిబంధనల పాటించాలని డిఎస్పీ శేఖర్‌గౌడ్ సూచించారు.

## ఆరోగ్య జీవనం కోసం ప్రకృతి చికిత్సను అలవర్చుకోవాలి

**-నేచురోపతి వైద్యశాల ఎస్ఎంఓ మాలతి శ్యామల**



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ మాలతి శ్యామల

**మేడ్చల్, ఆగస్టు 26, ప్రభాతవార్త ః** ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరు ప్రకృతి చికిత్స విదానం అలవర్చుకోవాలని బల్కంపేటలోని ప్రభుత్వ నేచురోపతి వైద్యశాల ఎస్ఎంఓ,వామన యోగ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మాలతి శ్యామల అన్నారు. మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ దేవాలయ సత్సంగ్ భవనంలో శుక్రవారం పతంజలీ యోగ సమితి భారత్‌స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మందులు అవసరం లేని ప్రకృతి చికిత్స ద్వారా ఆరోగ్యాన్నిపెంపొందించుకోవడానికి మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఆదునిక కాలంలో చోటు చేసుకున్న జీవిన విదాన మార్పులతో మనిషి అనారోగ్య సమస్యల పాలవుతున్నాడని అన్నారు.మానవ జీవన శైలి ప్రకృతి విదానానికి దూరంగా ఉండటంతో అదోగతి వైపు వెలుతున్నామని తెలిపారు. ఆరోగ్య జీవనం కోసం ప్రకృతి సిద్దమైన జీవన విదాలనాలను అలవర్చుకోవాలని తెలిపారు. పంచభూతాల ద్వారా చేసే చికిత్సనే ప్రకృతి చికిత్స అని, ఈ విదానం ద్వారాదీర్ఘకాల రోగాలు కూడ నయమవుతాయని చెప్పారు. అందులో ముఖ్యంగా ప్రతి మనిషిరోజుకు మూడు లీటర్ల నీరు తాగాలని, రోజుకు కనీసం ఒక గంట వ్యాయామం చేయడం,వారంలో ఒక రోజు ఉపవాసం, రోజుకు రెండు సార్లు వండిన భోజనం భుజించంతో పాటురోజుకు రెండు సార్లు ద్యానం చేసే విదానాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. 8 నుండి28 సంవత్సరాల వయస్సు వారు ఎలాంటి భోజనం చేసినా పరువాలేదు కాని, 30 నుండి60 సంవత్సరాల వారు వండిన పదార్థాలు తగ్గించి, మొలుకలు, డ్రైప్రూట్స్ వంటి వాటిని తీసుకోవడం ఉత్తమమని తెలిపారు. ముఖ్యంగా నారింజ, తెలుపు, ఆకుపచ్చ పదార్థాలను అందరూ తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య జీవనం కోసం మంచి అలవాట్లను అనుసరించాలని కోరారు. ఈ సందర్బంగా యజ్ఞం, యోగ, ప్రాణ యామం చేయించారు. ఈ కార్యక్రమంలోనేచురోపతి ఆస్పత్రి యోగ శిక్షకులు కిషన్, పతంజలీ యోగ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిషోర్, మేడ్చల్ మాజి జడ్పిటీసీ శైలజ, సభ్యులు మల్లిక, ప్రవీణ, పుష్పలత, పద్మ, హేమలత,వనజ, సుజాతతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్ణమైసమ్మ వార్షికోత్సవ పూజలు



చౌదరిగూడ స్వర్ణగిరికాలనీలోని శ్రీస్వర్ణమైసమ్మ తల్లి వార్షికోత్సవ పూజలో పాల్గొన్న సర్పంచ్ రమాదేవి, వార్డుసభ్యులు స్వామిదాస్, వాణీగౌడ్

**ఘట్‌కేసర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధి స్వర్ణగిరికాలనీలో శుక్రవారం శ్రీస్వర్ణమైసమ్మ దేవస్థానం 12 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆలయానికి ఉదయం నుంచే కాలనీవాసులు భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం నిర్మించి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గణపతి పూజ, హోమం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. సర్పంచ్ బైరు రమాదేవి, వార్డుసభ్యులు మంద స్వామిదాస్, బండ్లగూడెం వాణీగౌడ్‌లు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. పలువురు దంపతులు, కాలనీవాసులు గణపతి హోమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా పరిసర కాలనీ నుంచి అధిక సంఖ్యలో వచ్చి బోజన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, కాలనీ నాయకులు లక్ష్మణ్‌గౌడ్, సుధాకర్, వైఎస్.రెడ్డి, సత్యనారాయణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త** జగ్గంగూడ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆ గ్రామ సర్పంచు చందుపట్ల విష్ణువర్ధన్‌రెడ్డి భూమి పూజ చేశారు. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామంలో గ్రామపంచాయతీ నిధులు సుమారు 8లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టటానికి గ్రామ సర్పంచు, ఉపసర్పంచు, వార్డుసభ్యులు, పలువురు నాయకులు పాల్గొని శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచు చందుపట్ల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని వనం దాసు అంజనేయులు ఇంటి నుంచి యెల్ల బాలనర్సింహ్మా ఇంటి వరకు గ్రామపంచాయతీ నిధులు 8లక్షలతో సిసిరోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచుతో పాటు ఉపసర్పంచు బుద్ది శ్రీనివాస్, వార్డుసభ్యులు భూపాల్‌రెడ్డి, జహంగీర్, అనిల్‌రెడ్డి, సాయిబాబు, కోఆప్షన్‌సభ్యులు బీరప్ప, వేమయ్య, నాయకులు వి.మురళీగౌడ్, నరేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మహేశ్, శివ, జంగారెడ్డి, నాగరాజు, ప్రవీణ్‌గౌడ్, బిక్షపతి, నరేందర్, శ్రీశైలం, రాంలింగం, కుమార్, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



జగ్గంగూడ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేసిన గ్రామ సర్పంచు చందుపట్ల విష్ణువర్ధన్‌రెడ్డి,పాల్గొన్న తదితరులు

## పాఠశాల అభివృద్ధికి విరాళం



సమావేశంలో మాట్లాడుతున్న పూడూర్ సర్పంచ్ బాబుయాదవ్

**మేడ్చల్, ఆగస్టు 26, ప్రభాతవార్త ః** పాఠశాల అభివృద్ధి కోసం సెహగల్ ఫౌండేషన్, ఎన్ఆర్ఐ మజ్జిగ తిరుపతి రెడ్డిల సహకారం అభినందనీయమని పూడూర్ గ్రామ సర్పంచ్ బాబు యాదవ్ అన్నారు. మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం సహకారం అందించాలని సెహగల్ ఫౌండేషన్ వారిని సర్పంచ్‌తో పంచాయతీ పాలక వర్గ సభ్యులు కోరగా అందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ 25 లక్షలు ఇవ్వడానికి నిర్వహకులు ముందుకు వచ్చారు. దీంతో శుక్రవారం పాఠశాల నిర్వహణ కమిటితోసమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధికి సంస్థ అందించే విరాళంతో పాఠశాల అభివృద్ధి పనులు చేయడానికి ముందుగాపాఠశాల నిర్వహణ కమిటి బ్యాంకు ఖాతాలు రూ 4 లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని చర్చకువచ్చింది. దీంతో ఈ డబ్బులు ఇవ్వడానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ మజ్జిగ తిరుపతిరెడ్డి ముందుకు వచ్చితన తండ్రి మోహన్‌రెడ్డి జ్ఞాపకార్థంగా విరాళం అందజేస్తానని తెలిపాడు. దీంతో వారి సహకారం ఎంతో గొప్పదని, గ్రామం వీరిని ఎప్పటికి మరిచిపోదని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్, ఎస్ఎంసీచైర్మన్ మాధవి, సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధి వేం నారాయణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు నిధులు లేక ఇబ్బందులు

**మేడ్చల్, ఆగస్టు 26, ప్రభాతవార్త ః** విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా పాఠశాల నిర్వహణకు అవసరమగు నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుప్రేమ్‌కుమార్, వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మూడు నెలలుగా ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో కనీస వసతులైన నీరు, పాఠశాల పరిశుభ్రత, మౌళిక వసతుల నిర్వహనకు నిధులు లేక కష్టతరంగా మారిందని తెలిపారు. పాఠశాల పరిశుభ్రత గతంలో గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో పరిశుభ్రం చేపట్టాలని సూచించటం జరిగిందని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇది జరుగుతున్నా, చాలా ప్రాంతాల్లో అమలుకావడం లేదని విచారం వ్యక్తం చేశారు.వందల మంది ఉన్న పాఠశాలల్లో మూత్రశాలల నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని, ఇటువిద్యార్థులు, అటు ఉపాధ్యాయులకు ఈ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పేద పిల్లలు చదివేపాఠశాలపై వివక్ష చూపకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలో మౌళిక వసతలు నిర్వహనకు సహకారం అందించాలని కోరారు.

## విద్యార్థి చదువుకు జడ్పీటిసి చేయూత



**తలకొండపల్లి ఆగస్టు26,ప్రభాతవార్త :** కల్వకుర్తి పట్టణానికి చెందిన పల్లవి అనే విద్యార్థి ఇంటర్మీడియల్‌లో 985 మార్కులు సాధించింది.నీట్ కోచింగ్ కోసం ఆర్థిక సమస్యలతో పల్లవి ఇబ్బందులు పడుతుంది దీంతో శుక్రవారం దివాకర్ గౌడ్ ద్వారా తలకొండపల్లి జడ్పీటిసి ఉప్పల వెంకటేష్‌ను కలవడంతో ఆయన స్పందించి పల్లవి చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వార ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా జడ్పీటిసి విద్యార్థి పల్లవిని అభినందించి భాగ చదువుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థి తల్లిదండ్రులు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి,భరత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పంటల వివరాలను నమోదు చేసుకోవాలి



పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయం డీడీఈ జ్యోతిర్మయి

**షాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ కమీషనర్ కార్యాలయం డీడీఈ జ్యోతిర్మయి తెలిపారు. శు క్రవారం మండలంలోని చందన్‌వెల్లి, తాళ్లపల్లి, రేగడిదోపస్వాడలో వ్యవసాయశాఖ అధికారులు నమోదు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈసందర భంగా ఆమె మాట్లాడుతూ.... ఈనెల 31 వరకు పంటల వివరాలు సర్వే నెంబర్‌లో సహా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంట నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా అధికారులు చూడాలన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి వెంకటేశం, ఏఈవోలు రాఘవేందర్, గీతా, రైతులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఆమనగల్లు, ఆగస్టు26, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధి లోని విఠాయిపల్లి గ్రామంలో శుక్రవారం నాడు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. చంద్రాయణ పల్లి గ్రామానికి చెందిన బిక్యానాయక్ తన గ్రామం నుండి చెన్నారానికి టివిఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై వెళుతుండగా విఠాయిపల్లి గ్రామంలో జాతీయ రహదారి దాటుతుండగా ఆమనగల్లు వైపు నుండి హైదరా బాద్ వైపు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయ పడిన బిక్యానాయక్‌ను కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. మార్గమధ్యలో బిక్యానాయక్ కన్నుమూసాడు. మృతునికి భార్య నల్గు రు పిల్లలు ఉన్నారు. కాగా మృతుని సోదురుడు సోమ్లనాయక్ ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక పోలీస్ అధికారులు తెలిపారు.